క్లుప్తంగా

ట్రైయినీ కలెక్టర్ తనిఖీలు

ఆత్మకూరురూరల్: నువ్వూరుపాడు సచివాలయాన్ని ట్రైయినీ కలెక్టర్ మహేష్ గురువారం తనిఖీ చేశారు. సచివాలయ రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు. సంక్షేమ పథకాల అమలు, సచివాలయ నిర్వహణ తీరును స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ కార్యదర్శి ప్రసన్నలక్ష్మి, వీఆర్వో మాల్యాద్రి పాల్గొన్నారు.

నాడు–నేడు పనుల పరిశీలన

ఉదయగిరి: పట్టణంలోని బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో నాడు–నేడు రెండో విడత పనులను ప్రత్యేక తనిఖీ బృందం ఈఈ ఏ శ్రీనివాస కుమార్, ఏఈ ఎన్ మహేంద్ర గురువారం పరిశీలించారు. పనుల నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పనుల పురోగతికి సంబంధించిన ఫొటోలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని హెచ్‌ఎం నాగయ్యకు సూచించారు. ఉపాధ్యాయులు గౌస్‌బాషా, పెంచలసాయి, సుబ్బారెడ్డి, మహమ్మద్ ఉన్నారు.

రంజాన్ తోఫా అందజేత

ఆత్మకూరు: రంజాన్‌ను పురస్కరించుకుని పట్టణంలోని 20వ వార్డు పరిధిలోని పేద ముస్లింలకు కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి గురువారం రంజాన్ తోఫా అందజేశారు. తన మిత్రుడు జాఫర్ హుస్సేన్ సూచనల మేరకు అందజేశారు. 18వ వార్డు కౌన్సిలర్ గంధళ్ల వేణు, ప్రైవేట్ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు మల్లికార్జున, కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

అన్నదానం

అల్లూరు: ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా బ్యాంకుఉద్యోగుల సమన్వయ సంఘం ఆధ్వర్యంలో గోళ్లపాళెంలోని చిన్నారుల ఆశ్రమంలో గురువారం అన్నదానం చేశారు.అనంతరం వంద మొక్కలు నాటారు. యూబీఐ నెల్లూరు రీజియన్ హెడ్ జోగరావు, ఫెడరేషన్ నాయకులు ఉదయ్‌కుమార్, సుమన్, మహబూబ్‌బాషా, పరమేశ్వర, మృదుల, శ్రీకాంత్, కిరణ్, హరిప్రసాద్, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ సమావేశం

ఆత్మకూరు: పట్టణంలోని ఎల్‌ఆర్‌పల్లి పాఠశాలలో ఏపీటీఎఫ్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు అల్లంపాటి సురేంద్రరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని కోరారు. పీఆర్సీలోని లోపాలను సవరించాలని, అటానమస్ కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. తొలుత ఉద్యోగాలు పొందిన 1998 క్వాలిఫైడ్ అభ్యర్థులను ప్రత్యేకంగా అభినందించారు. మండల శాఖ అధ్యక్షుడు సీహెచ్ నరేంద్రరెడ్డి, వైజీ శివరామిరెడ్డి, ఆర్ రామసుబ్బారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, ఎస్ శివరామ్, చంద్రమోహన్‌రెడ్డి, నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్‌ను సంతోషంగా జరుపుకోవాలి



ఉదయగిరి: నియోజకవర్గంలోని ముస్లింలు రంజాన్‌ను సుఖసంతోషాలతో జరుపుకోవాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల సుబ్బారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ముస్లింలకు గురువారం రాత్రి ఆయన ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. తొలుత ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇవ్వడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. జెడ్పీటీసీ మోది రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

బిట్రగుంట: బోగోలు మండలం చెంచులక్ష్మీపురంలోని ముస్లింలకు వైఎస్సార్‌సీపీ నాయకుడు మేకల శ్రీనివాసులు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సూచనల మేరకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

చేజర్ల(సోమశిల): అనంతసారం మండలంలోని ఇస్కపల్లి , రేవూరు మెయిన్, ఈగపాళెం అంగన్‌వాడీ కేంద్రాలను ఆత్మకూరు సీడీపీఓ జైన కుమారి గురువారం తనిఖీ చేశారు. ప్రీ స్కూల్ పిల్లల హాజరు, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారంపై ఆరాతీశారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. అనంతసాగరం ప్రాజెక్ట్ మొదలయ్యేంత వరకు ఆత్మకూరు ప్రాజెక్ట్ కార్యాలయం నుంచే సూపర్‌వైజర్ ఆధ్వర్యంలో అన్ని కార్యకలాపాలు నిర్వహిస్తామని తెలిపారు. ఏసీడీపీఓ సునీలత, సూపర్‌వైజర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వంపై సమీక్ష

ఆత్మకూరురూరల్: బోయలచిరివెళ్ల సచివాలయంలో గడప గడపకు మన ప్రభుత్వంపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ శ్రీనివాసులు మాట్లాడుతూ సచివాలయం పరిధిలో వివిధ శాఖలకు చెందిన 367 సమస్యలు గుర్తించగా, 270 సమస్యలను పరిష్కరించామన్నారు. సచివాలయం పరిధిలో రూ.20 లక్షలతో ఆరు పనులు మంజూరు కాగా, నాలుగు పనులు పూర్తి దశలో ఉన్నాయని, మిగిలిన రెండు పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. తహసీల్దార్ లక్ష్మీనరసింహం, సర్పంచ్ బొలిగర్ల వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి షఫీ, సచివాలయ కన్వీనర్ రావూరు శ్రీనివాసులురెడ్డి, మాజీ సర్పంచ్ రత్నాకర్‌రెడ్డి, పిచ్చిరెడ్డి, వీఆర్వో హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు



సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

- ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మర్రిపాడు మండలం చుంచులూరు, కొత్తపల్లి, రాజుపాళెం, గంగపాళెం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం ఆయన నిర్వహించారు. తొలుత నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి నిధులు రూ.5 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం గడప గడపకు వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాలు అమలు, ప్రజల సమస్యలపై ఆరాతీశారు. కొత్తపల్లివాసులు విద్యుత్‌లైన్ సమస్యను విన్నవించగా ఎమ్మెల్యే స్పందించారు. చుంచులూరు పంచాయతీకి 50 స్తంభాలు కేటాయించి విద్యుత్‌సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి సచివాలయం పరిధిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రూ.15 కోట్ల నుంచి రూ.20 కోట్ల వరకు వెచ్చిస్తోందని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేపట్టని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలు, ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నెల 22న అక్షయ తృతీయ సందర్భంగా వీటిని ప్రారంభిస్తామన్నారు. జిల్లా, డివిజన్ స్థాయి ఉన్నతాధికారులతో రెవెన్యూ స్పెషల్ డ్రైవ్ ద్వారా రెవెన్యూ సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి జేసీఎస్ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి, సర్పంచ్ చామంచయ్య, నాయకులు కన్నపురెడ్డి అమరనాథ్‌రెడ్డి, ఇందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వేమన బాలాజీ, బాలసుబ్రహ్మణ్యం, యల్లంరాజు మోహన్‌రాజు, కృష్ణంరాజు, చంద్రా నారాయణస్వామి, భేరి బ్రహ్మానందరెడ్డి, ఎంపీడీఓ మస్తాన్‌ఖాన్, ట్రాన్స్‌కో, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్ ఏఈలు బాలసుబ్రహ్మణ్యం, రవితేజ, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుపై దృష్టి సారించాలి



చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పిస్తున్న ఆత్మ డీడీ శివన్నారాయణ

దుత్తలూరు: చిరుధాన్యాల సాగుపై రైతులు దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్‌రాజు అన్నారు. స్థానిక సీడ్స్ సంస్థలో చిరుధాన్యాల సాగుపై రైతులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ చిరుధాన్యాల సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లాలోని రైతులకు చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రస్తుతం చిరుధాన్యాలకు డిమాండ్ బాగుందన్నారు. మెట్ట ప్రాంతాలు చిరుధాన్యాల సాగుకు అనువైనవన్నారు. తక్కువ పెట్టుబడితో పండించే ఎక్కువ పోషకాలు కలిగిన చిరుధాన్యాలు మంచి ఆహారమని తెలిపారు. మెట్టప్రాంత రైతులు కనీసం ఎకరా సాగుచేసి దిగుబడులు పొందిన తర్వాత క్రమంగా సాగును పెంచుకోవాలన్నారు. ఆత్మ డీడీ శివన్నారాయణ చిరుధాన్యాల సాగు, యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఉదయగిరి ఏడీఏ బాలాజీనాయక్, జిల్లా రిసోర్స్ సెంటర్ ప్రతినిధి మారుతీదేవి, ఏఓ అశోక్, సీడ్స్ సభ్యులు పాల్గొన్నారు.

మేకపాటి నివాసంలో రాజకీయ నేతల సందడి



మాజీ ఎంపీ మేకపాటి, ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డిని సత్కరిస్తున్న నాయకులు

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో గురువారం రాజకీయ సందడి నెలకొంది. మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని పలు మండలాల నాయకులు కలుసుకుని వివిధ అంశాలపై చర్చలు జరిపారు. ఉదయగిరి నియోజకవర్గానికి చెందిన నాయకులు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి విషయమై రాజమోహన్‌రెడ్డితో చర్చించారు. ఉదయగిరికి మేకపాటి కుటుంబీకులే సారథ్యం వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు ఆయన స్పందిస్తూ తాను ఇప్పటికే ఆదాల వంశీకృష్ణారెడ్డి, రచన పేర్లను ప్రతిపాదించానని, మరో వారం రోజుల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉదయగిరి నియోజకవర్గానికి పార్టీ ఇన్‌చార్జిని ప్రకటిస్తారని తెలిపారు. కాగా ఆత్మకూరులోని బీఎస్సార్‌సెంటర్‌లో ఈ నెల 26న నిర్వహించనున్న మాజీ ఎమ్మెల్యే జీ సుందరరామిరెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రావాలని ఆయన మనుమడు బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి, చెర్లోయడవల్లి సర్పంచ్ కేతా విజయ భాస్కర్‌రెడ్డి ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి, మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డిని కలిసి ఆహ్వానపత్రికలు అందజేశారు. వెన్నవాడ సొసైటీ నూతన చైర్మన్ కొల్లి శ్రీహరి నాయుడు మాజీ ఎంపీ, ఎమ్మెల్యేను శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు కొల్లి దొరస్వామి నాయుడు, శ్రీరాములు నాయుడు, దిశించర్ల ప్రసాద్, దాడి శ్రీనివాసులునాయుడు, పాశం లింగయ్యనాయుడు, అనంతసాగరం, ఆత్మకూరు, మర్రిపాడు, సంగం మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మెనూను పాటించాలి

జలదంకి: మధ్యాహ్న భోజన పథకంలో మెనూను పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని ట్రైయినీ కలెక్టర్ విద్యాధరి పేర్కొన్నారు. జలదంకి మెయిన్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును గురువారం ఆమె పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం వడ్డించకపోవడంతో నిర్వాహకులు, ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

గడ్డి ట్రాక్టర్ దగ్ధం

చేజర్ల: స్థానిక బస్టాండ్ సమీపంలోని మసీదు వద్ద గురువారం గడ్డిలోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌కు విద్యుత్ తీగలు తగలడంతో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ ట్రాక్టర్‌ను చెరువు వద్దకు తీసుకెళ్లి లిఫ్ట్ సాయంతో గడ్డి కింద పడేయడంతో పెనుప్రమాదం తప్పింది. ట్రక్కు పాక్షికంగా దెబ్బతింది.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కావలి: వారం రోజుల క్రితం పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన దగ్గుమాటి శ్రీనివాసులు (45) తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మరణించారు. కావలి ఒకటో పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు క్యాంపస్ ఎంపికలు

కావలి: మద్దూరుపాడులోని డీబీఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం క్యాంపస్ ఎంపికలు నిర్వహించనున్నట్లు ఆ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు తెలిపారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేస్తున్న క్యాంపస్ ఎంపికలకు అసెంచర్, టెక్‌మహీంద్ర, ఐసీఐసీఐ బ్యాంక్, ఐసన్, బ్లూస్టార్, పానాసోనిక్, తదితర 20కు పైగా కంపెనీలు హాజరవుతున్నట్లు తెలిపారు. పది, ఇంటర్, ఐటీఐ, డిప్లమో, డిగ్రీ చదివిన విద్యార్థులు రెజ్యూమ్‌తో పాటు ఆధార్‌కార్డ్ జెరాక్స్‌తో హాజరుకావాలని సూచించారు.

రంజాన్‌కు ఈద్గా ముస్తాబు

ఉదయగిరి: రంజాన్‌ను పురస్కరించుకుని పట్టణంలోని ఈద్గా మైదానాన్ని పంచాయతీ కార్మికులు గురువారం శుభ్రం చేశారు. రంజాన్ రోజున ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు జరుపుకొనేందుకు వీలుగా ఈద్గా మైదానాన్ని తీర్చిదిద్దినట్లు పంచాయతీ ఈఓ నరసయ్య తెలిపారు.

ఎస్పీని కలిసిన జెడ్పీటీసీ

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డిని నెల్లూరులోని కార్యాలయంలో మర్రిపాడు జెడ్పీటీసీ సభ్యుడు మల్లు సుధాకర్‌రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

పక్కాగా భూముల రీ సర్వే



జలదంకి: రీ సర్వేను పరిశీలిస్తున్న కావలి ఆర్డీఓ శీనానాయక్



చేజర్ల(సోమశిల): రీ సర్వేను పరిశీలిస్తున్న ఆత్మకూరు ఆర్డీఓ కరుణమకుమారి

జలదంకి: వైఎస్సార్ శాశ్వత భూ హక్కు–భూ రక్ష పథకంలో భాగంగా వ్యవసాయ భూములతో పాటు గ్రామకంఠాలను పక్కాగా రీ సర్వే చేసి రికార్డులు సిద్ధం చేస్తున్నామని కావలి ఆర్డీఓ శీనానాయక్ తెలిపారు. మండలంలోని కృష్ణాపాడులో జరుగుతున్న భూముల రీ సర్వేను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ సాదాబైనామా భూములపై రైతులకు అవగాహన కల్పించారు. రీ సర్వేతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. రైతులు రీ సర్వే, హద్దుల ఏర్పాటులోని సమస్యలను తహసీల్దార్ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. ఆర్డీఓ వెంట సర్వేయర్ బాషా, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

చేజర్ల(సోమశిల): అనంతసాగరం మండలం బెడుసుపల్లిలో భూముల రీ సర్వేలో భాగంగా చేపడుతున్న సర్వే రాళ్ల ఏర్పాటును ఆత్మకూరు ఆర్డీఓ కరుణకుమారి గురువారం పరిశీలించారు. సర్వేయర్లకు పలు సూచనలు చేశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా రాళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్డీఓ వెంట తహసీల్దార్ రమణరావు, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

నేటి నుంచి సీతారాముల ఉత్సవాలు

వరికుంటపాడు: తూర్పుకొండారెడ్డిపల్లిలోని కోదండరామస్వామి ఆలయంలో శుక్రవారం నుంచి ఆదివారం వరకు సీతారాముల ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు. శుక్రవారం సీతారాములకు విశేషాభిషేకాలు, పూజలు, గ్రామోత్సవం, శనివారం కల్యాణోత్సవం, గ్రామోత్సవం, ఆదివారం వసంతోత్సవం, పార్వేట, గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు వివరించారు.

పూజా సామగ్రి పంపిణీ

వరికుంటపాడు: మండల కేంద్రమైన వరికుంటపాడులోని ఆలయాలకు సనాతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినియోగదారుల ఫోరం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ చల్లగాలి వెంకట మోహన్ గురువారం పూజా సామగ్రిని అందజేశారు. ప్రతి నెలా ఆలయాలకు పూజా సామగ్రి అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

నేటి నుంచి గడప గడపకు మన ప్రభుత్వం

చేజర్ల: మండలంలోని పాడేరు, నాగులవెలటూరు సచివాలయాల పరిధిలో శుక్రవారం నుంచి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. 21, 22 తేదీల్లో పాడేరు, 23,24 తేదీల్లో నాగులవెలటూరులో మధ్యాహ్నం 3.30 గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోండి

కొండాపురం: రైతు భరోసాకు అర్హులైన వారు ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని ఏడీఏ రామిరెడ్డి సూచించారు. మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో వీఏఏలతో గురువారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ రైతుభరోసాకు అర్హులై ఉండి ఇప్పటి వరకు పొందని రైతులు ఆర్బీకేలోని పోర్టల్ ద్వారా నమోదు చేయించుకోవాలని సూచించారు. చనిపోయిన రైతులకు సంబంధించి నామినీలు పొలం పత్రాలు, ఆధార్‌లతో సంప్రదిస్తే పేర్లు నమోదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఏఓ ప్రసూన, తదితరులు పాల్గొన్నారు.

నేడు రెవెన్యూ సమావేశం

ఆత్మకూరు: నియోజకవర్గంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలోని ఎంజీఆర్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ, మండల రెవెన్యూ అధికారులతో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి శుక్రవారం ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహించనున్నారు. గత వారం నాలుగు మండలాలకు సంబంధించిన సమస్యలపై సమీక్షించి పరిష్కరించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా మర్రిపాడు, అనంతసాగరం మండలాలకు సంబంధించిన రెవెన్యూ సమస్యల పరిష్కారానికి మరోమారు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది.

వీఏఏల అసోసియేషన్ అధ్యక్షుడిగా బ్రహ్మేంద్ర

చేజర్ల: పెరుమాళ్లపాడు ఆర్‌బీకే వీఏఏ జీ బ్రహ్మేంద్ర జిల్లా వీఏఏల అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. గురువారం ఆన్‌లైన్ ద్వారా వీఏఏల అసోసియేషన్ ఎన్నికలను గురు నిర్వహించారు. మొత్తం నలుగురు పోటీ పడగా, 183 ఓట్లతో బ్రహ్మేంద్ర విజయం సాధించాడు.

23న గురుకుల ప్రవేశ పరీక్ష

బిట్రగుంట: కప్పరాళ్లతిప్పలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 2023–24 విద్యాసంవత్సరానికి సంబంధించి ఐదో తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశ పరీక్షలను ఈ నెల 23న నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ఎం అనూరాధ గురువారం తెలిపారు. ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ఐదో తరగతి, మధ్యాహ్నం 2 నుంచి 4.30 గంటల వరకు ఇంటర్ ప్రవేశ పరీక్షలు జరుగుతాయని వివరించారు.

అభివృద్ధి పనులు వేగవంతం



బిట్రగుంట: జువ్వలదిన్నెలో కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



కావలి: వైకుంఠపురంలో కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి

కావలి: పట్టణంలోని వైకుంఠపురం 35వ వార్డులో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. 35వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం ఆయన నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంపై సంబంధిత అధికారులతో చర్చించారు. వర్షాకాలంలో ముంపు సమస్యను పరిష్కరించేందుకు త్వరితగతిన డ్రెయిన్స్ నిర్మించాలని సూచించారు. ప్రభుత్వం ఒక్కో సచివాలయం పరిధిలో అభివృద్ధి పనులకు రూ.40 లక్షల వంతున మంజూరు చేసిందని తెలిపారు. ఈ నిధులతో వైకుంఠపురంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వివరించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని తెలిపారు. సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని వివరించారు. గత టీడీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అటకెక్కించడంతో పేదలు తీవ్రంగా నష్టపోయారన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన మూడేళ్లలోనే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించామని తెలిపారు. స్థానిక నాయకులు పుల్లయ్య, మాల్యాద్రి, వలంటీర్లు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తుండడంతో వారిని ఎమ్మెల్యే అభినందించారు. వెంకుంఠపురంలో పర్యటించిన ఎమ్మెల్యేకు అడుగడుగునా ఆత్మీయ స్వాగతం లభించింది. స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

బిట్రగుంట: రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బోగోలు మండలం జువ్వలదిన్నెలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం ఆయన నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. తొలుత గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా తీరంలో పర్యటించిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు తాము పొందిన లబ్ధిని ఎమ్మెల్యేకు వివరించి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తీరం రూపురేఖలు మార్చేలా జువ్వలదిన్నె వద్ద ఫిషింగ్ హార్బర్ నిర్మాణం చేపడుతున్న ప్రభుత్వానికి రుణపడి ఉంటామని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమం, రాష్ట్ర ప్రగతే ప్రధాన అజెండాగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరిచాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత సీఎంకు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మద్దిబోయిన వీరరఘు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే లక్ష్యం



జలదంకి: బ్రాహ్మణక్రాకలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే వంటేరు



ఆత్మకూరు: 13వ వార్డులో..

జలదంకి: పేదల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. బ్రాహ్మణక్రాకలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని గురువారం ఆయన నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఆయన వెంట సర్పంచ్ ఇండ్ల సుధాకర్, నాయకులు వీ గోవర్ధన్‌రెడ్డి, వీ పాండురంగారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు: మున్సిపల్ పరిధిలో 13వ వార్డులో కౌన్సిలర్ పీ తిరుపతమ్మ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డం దిలీప్‌కుమార్, పెంచలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందిపై ఎంపీడీఓ ఆగ్రహం

సీతారామపురం: బసినేనిపల్లి సచివాలయాన్ని ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరు సక్రమంగా నమోదు చేయకపోవడం, విధుల్లో అలసత్వం ప్రదర్శించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్‌డీజీ సర్వే, ఆయుష్మాన్ భారత్, సీఆర్ యాప్, నాడు–నేడు పనులు పూర్తిచేయడంలో నిర్లక్ష్యం వహించడంపై మండిపడ్డారు. సచివాలయ సేవలకు సంబంధించి పంచాయతీ కార్యదర్శులు బాధ్యత వహించాలన్నారు. పనితీరులో మార్పు రాకపోతే కలెక్టర్ ఆదేశాల మేరకు మెమోలు జారీచేసి చర్యలు తీసుకుంటామన్నారు.

మెరుగైన సేవలు అందించాలి

వరికుంటపాడు: సచివాలయ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కందుకూరు డీఎల్‌డీఓ పద్మజ సూచించారు. మండలంలోని విరువూరు, పెద్దిరెడ్డిపల్లి, తోటలచెరువుపల్లి, జీ కొండారెడ్డిపల్లి గ్రామ సచివాలయాలను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. నిర్దేశించిన లక్ష్యాలను నూరుశాతం సాధించాలన్నారు. వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆమె వెంట ఎంపీడీఓ విజయభాస్కర్‌రావు ఉన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



ఆత్మకూరు: విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది



వింజమూరు: అగ్నిమాపక పరికరాలను పరిశీలిస్తున్న కావలి ఎంవీఐ కరుణాకర్



ఉదయగిరిలో మాట్లాడుతున్న అగ్నిమాపక అధికారి

ఆత్మకూరు: అగ్ని ప్రమాదాలతో ఆస్తి, ప్రాణనష్టం సంభవిస్తుందని, ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండడం ద్వారా వాటిని నివారించవచ్చని ఆత్మకూరు అగ్నిమాపక శాఖ అధికారి రమేష్ బాబు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. చివరిరోజు ఏఎస్‌ఆర్ కళాశాలతో పాటు పలు పాఠశాలల్లో విద్యార్థులకు అగ్నిప్రమాదాలు, వాటిని నివారణకు తీసుకోవాల్సిన చర్యలను అగ్నిమాపక సిబ్బంది డెమో ద్వారా అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

ఉదయగిరి: స్థానిక అగ్నిమాపక శాఖ కార్యాలయంలో జరుగుతున్న అగ్నిమాపక వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి చంద్రమౌళి మాట్లాడారు. ప్రజలు అప్రమత్తంగా ఉండడం ద్వారా అగ్నిప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. థియేటర్లు, భారీ భవంతులు, పాఠశాలలు, కళాశాలల నిర్మాణ సమయంలో అగ్నిమాపక శాఖ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. స్థానికులు గడియాల్చి యస్దాని, పీ వెంకటయ్య, ఉప్పుటూరి శ్రీనివాసులు, రాజా, సిబ్బంది పాల్గొన్నారు.

ఉదయగిరి (వింజమూరు): అగ్నిమాపక వారోత్సవాల ముగింపు సందర్భంగా స్థానిక అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక పరికరాలను ప్రదర్శించారు. కావలి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కే కరుణాకర్ ముఖ్యఅతిథిగా హాజరై అగ్నిమాపక పరికరాలను పరిశీలించారు. వేసవిలో అగ్నిప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువన్నారు. అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలన్నారు. అగ్నిమాపక అధికారి పీ జయరామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.